

# పీటలమీది పెళ్ళి

# నటీనటులు

| | | |
|---|---|---|
| జగ్గయ్య | - | జానకి |
| గుమ్మడి | - | హేమలత |
| చలం | - | కృష్ణకుమారి |
| రమణమూర్తి | - | సూర్యకళ |
| రమణారెడ్డి | - | బేబీ సుగుణ |
| సి. యస్. ఆర్. | - | కోటేశ్వరరావు |
| వంగర | - | బొడ్డపాటి |

గెస్టు ఆర్టిస్టు

చదలవాడ కుటుంబరావు

సంగీతం

## అశ్వత్థామ

నిర్మాత – దర్శకుడు

## ఘంటసాల కృష్ణమూర్తి

ఆంధ్ర - ప్రీమియర్ ఫిలిమ్స్ ప్రైవేట్ లిమిటెడ్

విజయవాడ.

నైజాం - ఉషా ఫిలిమ్స్ - సికిందరాబాద్.

# కథా సంగ్రహం



గోవిందయ్య సామాన్యరైతు. పెద్ద తమ్ముడు మోహన్‌ను డాక్టర్ చదివించి, పెద్దయింటి పిల్లతో పెళ్ళి చేశాడు. రెండో తమ్ముడు గోపీని లాయరు చదివించి పెళ్ళి చెయ్యాలనుకున్నాడు. పెళ్ళీడుకొచ్చిన చెల్లెలు సీతామహాలక్ష్మికి మాత్రం సంబంధాలు వెతుకుతున్నాడు.

నిడమానూరులో లక్ష్మీపతిగారి అబ్బాయ్ రాఘవేంద్రరావు వున్నాడనీ, కాలేజీలో చదువుతున్నాడనీ, ఆస్థివంతులనీ, ఓ కబురు తెచ్చాడు పెళ్ళిళ్ళ పేరయ్య. ఆ సమయంలో పెద్ద తమ్ముడు మోహన్ సెలవుమీద యింటిదగ్గరే వున్నాడు. యీ సంబంధం గనుక నచ్చితే ఖాయం చేయమనీ, ఎంత ఖర్చైనా తాను డబ్బు పంపుతాననీ మోహన్ అన్నకు చెప్పి వెళ్ళాడు.

లక్ష్మీపతి పెళ్ళిచూపులకని వచ్చాడు. కట్నం అక్కర్లేదని చెబుతూనే, అత్తా, ఆడబిడ్డల లాంఛనాలూ, అవీ యివీ అంటూ మొత్తం అయిదువేల రూపాయలు పెళ్ళికి ముందే యివ్వాలన్నాడు. గోవిందయ్య భార్య శాంతమ్మ యీ మాత్రమైనా ఖర్చులేకుండా యింత మంచి సంబంధం రావడం కష్టమనీ భర్తకు చెప్పి ఒప్పించింది. వెంటనే ముహూర్తాలు కూడా పెట్టుకున్నారు.

డబ్బుకోసం రెండో తమ్ముడు గోపీని మోహన్ దగ్గరకు పట్నం పంపాడు గోవిందయ్య.

హాస్టలుకు టెలిగ్రాం యిచ్చి కొడుకు రఘును పిలిపించాడు లక్ష్మీపతి. పిల్ల ఎలావుంటుందో, ఏమిటో ఎరగకుండానే పెళ్ళాడ్డం యిష్టంలేకపోయినా తండ్రి, గుమాస్తా విశ్వాసం మాటలమీద పెళ్ళికి ఒప్పుకున్నాడు రఘు.



డబ్బుకోసం గోపీ పట్నం వెళ్ళే సరికే డాక్టరు మోహన్ మెడికల్ మిషన్‌లో విదేశాలకు వెళ్ళి పోయాడు. మోహన్ భార్య కమల డబ్బు యివ్వలేదు.

ముహూర్తం దగ్గరౌతున్నా కూడా గోపీ రాకపోయేసరికి గోవిందయ్య కొంత అప్పు తెచ్చాడు. మిగతా మొత్తానికి నోటువ్రాసి యివ్వవచ్చు ననుకున్నాడు. కానీ, లక్ష్మీపతి మాత్రం మొత్తం కటికరొక్కం చేతుల్లో పోస్తేగానీ ఒప్పుకోనన్నాడు. పీటలమీద పెళ్ళిని ఆపించాడు. అక్రమం!! అంటూన్న కొడుకుమీదనే దౌర్జన్యంచేసి మరీ లాక్కుపోయాడు.

యీ అవమానంతో గోవిందయ్య కుప్పకూలిపోయాడు. సీత, తిండితిప్పలూ, లేకుండా ఏడుస్తోంది. శాంతమ్మ యింతకంటె మంచి సంబంధమే తెచ్చి పెళ్ళి చెయ్యగలమని సీతను ఓదార్చబోయింది. కానీ సీత 'తన పెళ్ళి జరిగిపోయిందనీ, అతనే తన భర్తనీ, దాసీగానైనా అయింట్లోనే పడివుంటాననీ' చెప్పింది. అదివిన్న గోవిందయ్య "యింత నాశనానికి కారకులైన వాళ్ళయింట్లో పడివుంటావా ?" అంటూ చెల్లెల్ని కొట్టబోయాడు. అయినా సీత "అతనే నాభర్త" అన్నది.

తన మూలకంగా అభం, శుభం ఎరుగని పిల్ల బ్రతుకు అన్యాయం కారాదనీ, ఏదేనా ఉద్యోగం సంపాదించి, ఆ పిల్లనే భార్యగా తెచ్చుకుంటాననీ విశ్వాసంతో చెప్పి పట్నానికి బైలుదేరాడు రఘు-తండ్రి అడ్డంవచ్చి "ఆస్తిపాస్తులలో చిల్లిగవ్వ కూడా యివ్వనని బెదిరించాడు. కానీ, రఘు మాత్రం ఆ పిల్లే నా భార్య" అని ఖచ్చితంగా చెప్పి యిల్లు వదలిపెట్టి వెళ్ళాడు.

**ఆ రాత్రే సీత కూడా ఎవ్వరికీ చెప్పకుండా యిల్లువదలి వెళ్ళింది-**

**మిగతా కథ మా వెండి తెరపై చూడండి!**

# ★ పాటలు ★



పాట 1. రచన : మల్లాది

పాడినది : పి. బి. శ్రీనివాస్ &
బృందం

మా తెలివి మాకు వదలి
నీ తిక్కే - టెక్కే నీవు
తీసుకో
మా సూటులు కాజేయక
నీదిరిశే వేసుకో
నీ బరువు నీవే మోసుకో
హుషారుగా చెంపలేసుకో
జీవితం జాలీగా కాలీగా చేసుకో
పోయిరా మా బంగారు తండ్రీ
పోయిరా బాబూ
పోయిరా సరదాలకోరూ
పోరా మీ పూర్వూ, మీ పూరూ - ॥పోయిరా॥
తిన్న తన్నులు వంటబట్టి
నున్నగా తేలావురా
ఎల్లకాలం జల్సాల్ తింటూ
చల్లగా వుండాలిరా
లోకము కాలేజీ అనుకొని
జోకు జోకితే తంటూరా -
బుద్ధి చెప్పేవారు లేరని
చెడిపోకురా వరాలమూటా - ॥పోయిరా॥
ఒకటన్నా పది తిన్నా
మనలో మనకు చెల్లిందిరా
దేశంమీద వెర్రి వేషాల్ వేస్తే
దిమ్మ తిరిగి పోతుందిరా - ॥పోయిరా॥



పాట 2. రచన : ఆరుద్ర

పాడినది: పి. బి. శ్రీనివాస్

పీటల మీద పెళ్ళి
ఆగుట కన్నా అవమానమేమి
॥పీటల॥

పన్నీటి జల్లులకు బదులు
కన్నీటి వెల్లువలే పారే
పగవారికైనా - యీ
నగుబాటు వలదు

పరువు పోయిన పిదప
ఎల్లా మన గలరు
కడు ఘోర మాయె
విధి క్రూర మాయె
నూరేళ్ళ పంట
నుశి కింద మారే ॥పీటల॥

అనుకోని ఘోరాలు జరిగి
అన్యాయమై పోయె బ్రతుకే
అనువైన వాడే అసహాయుడాయె
అభిమాన మంతా
అడుగంటి పోయే
చిన్నారి మనసే
చితిలాగ రగిలే
తలరాత మారి
తలవంపు లాయె పీటల॥

పాట 8.                    రచన : మల్లాది

పాడినది : సుశీల



చిన్నారి మనసున కోరికలల్లే
కొమ్మల చివురులు కులికేనులే
అందాల బాల కలలల్లే
విరిసిన పూవులు మురిసేనులే
అర విరిసిన పూవులు మురిసేనులే
హాయ్‌రే హాయ్ హాయ్‌రే -
చిటూరు కొమ్మను చెంగలించు
కోయిల
చేరువై గానం చిలికేనులే -
తనకోసం చేసే పూజలు
తప్పక సరసకు రప్పించేనులే
హాయ్‌రే హాయ్ హాయ్‌రే -
చేరువై దూరమైన పరువా, నీ
చెంతను నే నున్నానులే
కనుచాటైనా తానే దైవం
ఏనాటికైనా యిది నిజమౌనులే ॥హాయ్‌రే॥

గగనాన మొయిలూ
అలాగే వుండేనా
కమ్ముకున్న ఆపదా
కాపురం చేసేనే
ఎండలే పండచారి
వెన్నెలయ్యేనులే
ఎన్నికైన వాడా
మనమేక మయ్యేములే ॥చిన్నారి॥



పాట 4.


రచన: చెర్వు ఆంజనేయ శాస్త్రి

పాడినది: పి. బి. శ్రీనివాస్ & వసంత

గోపి : ముందడుగు వేసింది
అందాల చిన్నది
బంగారు కలచెప్పి
కంగారు చేసింది
పిల్లా – రసగుల్లా :

గీత : తొలి రోజు చూసింది
తన మోజు పెంచింది
చెలిమీ కోరిందీ
ముందడుగు వేసింది
రాజా! బాల రాజా!

గోపి : చిరునగవు లోనా
విరితేనె వానా
చిలికిందిలే – నెరజాణ
వలపుల గని
తన ప్రియుగని
ఒలికింది రజినీ
పులకరించింది తరుణీ ॥ముందడుగు॥



గీత : చిరుగాలి లోనా
తరుశాఖ పైనా
లతలాగ వూగింది,
లలన
నగవుల సిరి
కడు సొగసరి,
రాగవల్లరీ
తనువే మరచిందీ,
సుందరీ

గీత – గోపి :– ముందడుగు వేయాలి
మురిపాల తేలాలి
ఆనంద సందాలై
అందరూ పొంగాలి

గోపి పిల్లా :
గీత పగుల్లా :

పాట 5. రచన: మల్లాది


పాడినది: పి. బి. శ్రీనివాస్

సూర్యునికి, జాబిలికీ చుక్క యెదురయేనా
వెన్నెలే చెలరేగే వేళ మిన్ను కూలి పోయేనే
ఏమో అంతా అయోమయం
ఎవరో చేసిన పాపము
మరెవ్వరికో శాపము కాదా
అయ్యో పాపం అనలేకపోతే
అది దైవానికే తలవంపు కాద ॥ఏమో॥

కోయిల కూన గొంతు నులిమే
కిరాతమా నాగరీకత
కళ్యాణమాల తెగవేసే
దురంతమా ఘనత ॥ఏమో॥

తనవారను వారే కరువై
ధనమేలే లోకంలో
అభిమానం ఉన్న మనం
ఒక్క క్షణం నిలువగలమో ॥ఏమో॥

—: సమాప్తం :—




# సాంకేతిక నిపుణులు

| | | |
|---|---|---|
| అసోసియేట్ ప్రొడ్యూసరు | : | ఘంటసాల శ్రీనివాసమూర్తి |
| మాటలు | : | బొల్లిముంత శివరామకృష్ణ |
| పాటలు | : | మల్లాది రామకృష్ణ శాస్త్రి, ఆరుద్ర-చెర్వు ఆంజనేయశాస్త్రి. |
| ప్లేబాక్ | : | పి. బి. శ్రీనివాస్ - సుశీల వసంత |
| కెమేరా | : | ఎన్. ప్రకాష్ |
| శబ్దం | : | ఎ. స్వామి |
| రికార్డింగు & రీ-రికార్డింగు- | : | ఎం. బి. వాల్కే |
| ఎడిటింగు | : | ఎ. సూర్యనారాయణన్ |
| కళ - పబ్లిసిటి | : | సి. హెచ్. యి. ప్రసాదరావు |
| స్టూడియో | : | ఫిలిం సెంటరు |
| ప్రోసెసింగు | : | బాల్. జి. సింథే |
| దుస్తులు | : | బి. నారాయణరావు |
| మేకప్ | : | పోతరాజు-వీర్రాజు-భద్రరావు |
| డ్యాన్సస్ | : | చోప్రా - రాము |

సహాయకులు

| | | |
|---|---|---|
| దర్శకత్వం | : | పోలవరపు బ్రహ్మానందరావు |
| కెమేరా | : | ఏ. గోపీనాథ్ |
| సౌండు | : | రాజన్ - బంగారు - మూసా ఇబ్రహీం. |
| కూర్పు | : | సి. కన్నయ్య |
| దుస్తులు | : | విశ్వనాథం - కనకయ్య. |


ప్రతిభా సమర్పించు... బి. ఆర్. వారి...
...నిర్మాత, దర్శకుడు...
ఘంటసాల కృష్ణమూర్తి